


## క్రీస్తు సమాధి యొద్ద ఏమి జరిగింది

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!**

**మూలవాక్యము:** మార్కు16:6 అందుకతడు కలవరపడకుడి సిలువ వేయబడిన నజరేయుడగు యేసును మీరు వెదకుచున్నారు; ఆయన లేచియున్నాడు, ఇక్కడ లేడు; వారు **ఆయనను ఉంచిన స్థలము చూడుడి.**

1) **రాయి దొరలింపబడియుంది:** John(యోహాను సువార్త) 20:1-18- **ఆదివారమున ఇంకను చీకటిగా ఉన్నప్పుడు మగ్దలేనే మరియ పెందలకడ సమాధియొద్దకు వచ్చి, సమాధి మీద ఉండిన రాయి తీయబడియుండుట చూచెను.**

Luke(లూకా సువార్త) 24:1-12- **ఆదివారమున తెల్లవారుచుండగా (ఆ స్త్రీలు) తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసికొని సమాధి యొద్దకు వచ్చి.సమాధిముందర ఉండిన రాయి దొరలింపబడియుండుట చూచి లోపలికి వెళ్లిరి గాని**

మార్కు16 : 3-4 సమాధి ద్వారమునుండి మనకొరకు ఆ రాయి యెవడు పొర్లించునని ఒకరితో ఒకరు చెప్పుకొనుచుండిరి. వారు వచ్చి కన్నులెత్తిచూడగా, రాయి పొర్లింపబడి యుండుట చూచిరి. **ఆ రాయి యెంతో పెద్దది.**

మత్తయి 28 :2 - **ఇదిగో ప్రభువు దూత పరలోకమునుండి దిగివచ్చి, రాయి పొర్లించి దానిమీద కూర్చుండెను;** అప్పుడు **మహాభూకంపము కలిగెను.**

సమాధి యొద్ద రాయి దొరలించ బడియుండుట మనము చూడవచ్చు.వాస్తవానికి ఆ రాయిని జరపాలంటే దాదాపు 20 మంది రోమన్ సైనికులు కావలిసి వుంటుంది. అటువంటిది రాయి దొరలింపబడినది అంటే ఇది దేవుని కార్యము. దేవదూత మాత్రమే ఈ పని చేయగలదు.

2) **మహాభూకంపము కలిగింది:** మత్తయి 28 :2 ఇదిగో ప్రభువు దూత పరలోకమునుండి దిగివచ్చి, రాయి పొర్లించి దానిమీద కూర్చుండెను; అప్పుడు **మహాభూకంపము కలిగెను.**

3) **కావలివారు చచ్చిన వారివలె పడిరి:** మత్తయి 28: ఆ దూత స్వరూపము మెరుపువలె నుండెను, అతని వస్త్రము హిమమంత తెల్లగా ఉండెను.
**అతనికి భయపడుటవలన కావలివారు వణకి చచ్చినవారివలె నుండిరి.**

4) **యేసుక్రీస్తు వారి దేహము కనబడలేదు :** Luke(లూకా సువార్త) 24:1-3
ఆదివారమున తెల్లవారుచుండగా (ఆ స్త్రీలు) తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసికొని సమాధి యొద్దకు వచ్చి **సమాధిముందర ఉండిన రాయి దొరలింపబడియుండుట చూచి లోపలికి వెళ్లిరి గాని ప్రభువైన యేసు దేహము వారికి కనబడలేదు.**




యోహాను 20: 2 -గనుక **ఆమె పరుగెత్తికొని సీమోను పేతురునొద్దకును యేసు ప్రేమించిన ఆ మరియొక శిష్యుని యొద్దకును వచ్చిప్రభువును సమాధిలోనుండి యెత్తికొనిపోయిరి,** ఆయనను ఎక్కడ ఉంచిరో యెరుగమని చెప్పెను.

**5) పేతురు, యోహానులు పరిగెత్తుకొని వెళ్లి చూడగా నార బట్టలు పడియుండుట చూచిరి:**

యోహాను:20: 5 కాబట్టి **పేతురును ఆ శిష్యుడును బయలుదేరి సమాధియొద్దకు వచ్చిరి.**

వారిద్దరును కూడి పరుగెత్తుచుండగా, **ఆ శిష్యుడు పేతురుకంటె త్వరగా పరుగెత్తి ముందుగా సమాధియొద్దకు వచ్చి. వంగి నారబట్టలు పడియుండుట చూచెను గాని అతడు సమాధిలో ప్రవేశింపలేదు.**

లూకా24:12 **అయితే పేతురు లేచి, సమాధియొద్దకు పరుగెత్తికొనిపోయి వంగిచూడగా, నారబట్టలు మాత్రము విడిగా కనబడెను.** అతడు జరిగినదానిని గూర్చి ఆశ్చర్యపడుచు ఇంటికి వెళ్లెను

**6) యేసయ్య తల రుమాలు వేరొక చోట చుట్టి పెట్టబడియుంది:** యోహాను 20:7- అంతట **సీమోను పేతురు అతని వెంబడి వచ్చి, సమాధిలో ప్రవేశించి,**నారబట్టలు పడియుండుటయు, **ఆయన తల రుమాలు నార బట్టలయొద్ద ఉండక వేరుగా ఒకటచోట చుట్టిపెట్టియుండుటయు చూచెను.**అప్పుడు **మొదట సమాధియొద్దకు వచ్చిన ఆ శిష్యుడు లోపలికి పోయి చూచి నమ్మెను.**

**7) శిష్యులు లేఖనమును గ్రహింపలేదు :** యోహాను 20:9 **ఆయన మృతులలోనుండి లేచుట అగత్యమను లేఖనము వారింకను గ్రహింపరైరి.**

**యేసుక్రీస్తు ప్రధమ శిష్యుడు మరియు ప్రియ శిష్యుడు కూడా లేఖనమును గ్రహించక, యేసుక్రీస్తు పునరుత్థానమును నమ్మలేదు.**

**8) మరియ సమాధి బయట నిలిచి యేడ్చుట :**

యోహాను 20: 11 అంతట **ఆ శిష్యులు తిరిగి తమ వారియొద్దకు వెళ్లిపోయిరి.**

**అయితే మరియ సమాధి బయట నిలిచి యేడ్చుచుండెను. ఆమె ఏడ్చుచు సమాధిలో వంగిచూడగా,**

**9) యేసు దేహమును ఉంచబడిన చోట దేవదూతలు ఉండిరి:**

యోహాను20:12 **తెల్లని వస్త్రములు ధరించిన యిద్దరు దేవదూతలు** యేసు దేహము ఉంచబడిన స్థలములో తలవైపున ఒకడును కాళ్లవైపున **ఒకడును కూర్చుండుట కనబడెను. శిష్యులకు దేవదూతలు కనబడలేదు కాని మరియకు మాత్రము కనబడ్డారు .అంటే మరియ దేవునిని ఎంతగా ప్రేమించిందో మనము అర్థము చేసుకోవచ్చు. శిష్యులు చూచి వెళ్ళిపోయారు కాని మరియా మాత్రము అక్కడే నిలిచి దేవుని కోసము యేడ్చుట మనము గమనించవచ్చు.**

**10) పునరుత్థానుడైన యేసుక్రీస్తు మరియకు కనబడిరి:** యోహాను 20: 14 **వారు(దేవదూతలు) అమ్మా, యెందుకు ఏడ్చుచున్నావని ఆమెను అడుగగా ఆమె నా ప్రభువును ఎవరో యెత్తికొని పోయిరి;** ఆయనను ఎక్కడ ఉంచిరో నాకు తెలియలేదని చెప్పెను. **ఆమె యీ మాట చెప్పి వెనుకతట్టు తిరిగి, యేసు నిలిచియుండుట చూచెను గాని ఆయన యేసు అని గుర్తుపట్టలేదు.**

**11) తనను ముట్టుకోవద్దని మరియతో చెప్పిన యేసు:** యోహాను20:17 యేసు ఆమెతో నేను ఇంకను తండ్రియొద్దకు ఎక్కిపోలేదు గనుక నన్ను ముట్టుకొనవద్దు; అయితే నా సహోదరులయొద్దకు వెళ్లి నా తండ్రియు మీ తండ్రియు, నా దేవుడును మీ దేవుడునైన వాని యొద్దకు ఎక్కిపోవు చున్నానని వారితో చెప్పుమనెను.

**12) పునరుత్తానుడైన యేసును గుర్చిన వర్తమానము స్త్రీల ద్వారా శిష్యులకు పంపుట:** మత్తయి 28: 5-7 దూత ఆ స్త్రీలను చూచిమీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును; ఆయన ఇక్కడ లేడు; తాను చెప్పినట్టే ఆయన లేచి యున్నాడు; రండి ప్రభువు పండుకొనిన స్థలము చూచి త్వరగా వెళ్లి, ఆయన మృతులలోనుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి; ఇదిగో ఆయన గలిలయలోనికి మీకు ముందుగా వెళ్లు చున్నాడు, అక్కడ మీరు ఆయనను చూతురు; ఇదిగో మీతో చెప్పితిననెను.

**13) వర్తమానము తీసుకువెళ్తున్న స్త్రీలను మార్గ మద్యములో యేసయ్య ఎదుర్కొనుట :**మత్తయి 28 :8-10 వారు భయముతోను మహా ఆనందముతోను సమాధియొద్దనుండి త్వరగా వెళ్లి ఆయన శిష్యులకు ఆ వర్తమానము తెలుప పరుగెత్తుచుండగా యేసు వారిని ఎదుర్కొనిమీకు శుభమని చెప్పెను. వారు ఆయనయొద్దకు వచ్చి, ఆయన పాదములు పట్టుకొని ఆయనకు మ్రొక్కగా యేసుభయపడకుడి; మీరు వెళ్లి, నా సహోదరులు గలిలయకు వెళ్లవలెననియు వారక్కడ నన్ను చూతురనియు వారికి తెలుపుడనెను

**గమనిక: యోహాను 20:17 లో తన పాదాలపై పడి నమస్కరించడానికి వచ్చిన మరియను ప్రభువు ముట్టుకోవద్దని చెప్పినట్లు యోహాను సువార్తికుడు వ్రాసినట్టు గమనించగలము. ఇవి యోహాను సువార్తికుని మాటలు కాదు కాని సాక్షాత్తు ప్రభువు పలికిన మాటలు తనను ఎందుకు ముట్టుకోకూడదో ప్రభువు ఆ కారణాన్ని కూడా మరియకు తెలియజేస్తున్నాడు.నేను తండ్రి యొద్దకు ఎక్కిపోలేదు కనుక నన్ను ముట్టుకొనవద్దని ప్రభువు వివరించారు.దాని అర్ధము నేను తండ్రియొద్దకు ఎక్కిపోయి మరల దిగివచ్చిన తరువాత నన్ను ముట్టుకొనవచ్చు అని స్పష్టము చేసారు.**

మత్తయి28: 8-10 లో మనము గమనిస్తే శిష్యులకు వర్తమానము తీసుకొని వెళ్తున్న స్త్రీలను ప్రభువు ఎదుర్కొని వారికిశుభమని చెప్పెను. వెంటనే ఆ స్త్రీలు ఆయన పాదములు పట్టుకొని ఆయనకు మ్రొక్కిరి అంటే ఈ కొద్ది సమయములో ప్రభువైన క్రీస్తు తండ్రి యొద్దకు వెళ్లి తిరిగి వచ్చినట్టుగా మనము గ్రహించాలి.

ఇంతకు ప్రభువు పరలోకానికి వెళ్లి మరల ఎందుకు తిరిగి వచ్చారు? అక్కడ వున్నా వాక్యసత్యమేమిటి లేవి16:14 - అప్పుడతడు ఆ కోడెరక్తములో కొంచెము తీసికొని తూర్పుప్రక్కను కరుణాపీఠముమీద తన వ్రేలితో ప్రోక్షించి కరుణాపీఠము ఎదుట తన వ్రేలితో ఆ రక్తములో కొంచెము ఏడుమారులుప్రోక్షింపవలెను.

ఇది ప్రధాన యాజకుడు చేయవలసిన క్రమము .ఈ కార్యమును నిర్వర్తించడానికే ప్రభువు పరలోకానికి తండ్రి సన్నిధికి వెళ్లారు. లోకము ఆవరణము అయితే పరదైసు పరిశుద్ధస్థలము, పరలోకము అతిపరిశుద్ధస్థలము హెబ్రీ-9:24 - అందువలన నిజమైన పరిశుద్ధస్థలమును పోలిహస్తకృతమైన పరిశుద్ధస్థలములలో క్రీస్తు ప్రవేశింపలేదు గాని,




యిప్పుడు మనకొరకు దేవుని సముఖమందు కనబడుటకు పరలోకమందే ప్రవేశించెను.

**ఎఫెసీయులకు 4:9,10** : ఆరోహణమాయెననగా ఆయన భూమియొక్క క్రింది భాగములకు దిగెననియు అర్థమిచ్చుచున్నదిగదా. దిగినవాడు తానే సమస్తమును నింపునట్లు ఆకాశమండలము లన్నిటికంటె మరి పైకి ఆరోహణమైన వాడునై యున్నాడు.

**యోహాను3:13** మరియు పరలోకమునుండి దిగివచ్చినవాడే, అనగా పరలోకములో ఉండు మనుష్యకుమారుడే తప్ప పరలోకము నకు **ఎక్కిపోయిన వాడెవడును లేడు**.

**యోహాను : 6: 62** ఆలాగైతే మనుష్యకుమారుడు **మునుపున్న చోటునకు ఎక్కుట మీరు చూచినయెడల ఏమందురు**?

**యోహాను : 12: 32** నేను భూమిమీదనుండి పైకెత్తబడినయెడల అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందునని చెప్పెను.

## 14) యేసుక్రీస్తును చూచిన మరియు సాక్ష్యమిచ్చుట: యోహాను20: 18

**మగ్దలేనే మరియ వచ్చి నేను ప్రభువును చూచితిని**, ఆయన నాతో ఈ మాటలు చెప్పెనని శిష్యులకు తెలియజేసెను.సమాధిచేయబడిన యేసయ్యను చూడటానికి కొంత మంది స్త్రీలు సమాధియొద్దకు వెళ్లి ఆయన పునరుత్థానపు శుభవార్తను విన్నారు. ప్రకటించడానికి పంపబడ్డారు. ప్రకటించే సమయములో యేసయ్యను ఎదుర్కొన్నారు. నీవు నేను యేసయ్యను చూడాలంటే ఆయనను ఎదుర్కోవాలంటే ఆయనను కలుసుకోవాలంటే నేడు ఆయన సమాధి యొద్దకు వెళ్ళవలసిన అవసరము లేదు. యేసయ్యను ఆరాధించే ప్రతి స్థలములో ఆయనను చూడగలము ,ఆయనను కలుసుకోగలము, ప్రార్ధనలతో, ఆయనను ఎదుర్కోగలము, ఆయన సువార్త ప్రకటించుటకు ఆయన ద్వారా పంపబడగలము.

ప్రపంచములో ఒకే ఒక్క తెరువబడిన సమాధి వుంది అది యేసుక్రీస్తుది. ఈ సమాధిని చూడటానికి ప్రపంచములోని నలుమూలల నుంచి అనేక మంది వస్తుంటారు. కొంతకాలం క్రితము ఇశ్రాయేలుదేశములోని పరోశోధకులు యేసుక్రీస్తు సమాధిలో తొలచిన రాతి సమాధిని వెదకి చూస్తే అక్కడ ఖాళీ సమాధి మాత్రమె వుంది.వారికి ఎములు గాని పుర్రె గాని దొరకలేదు.2000 సంవత్సారాల క్రితమే సజీవుడైనవానిని మీరు మ్రుతులలో ఏల వెధకుచున్నారని దేవదూత హెచ్చరించింది.

యేసుక్రీస్తు ప్రవక్త అని చెప్పే ఒక మతమువారు వారి ప్రవక్త సమాధిలోనుంచి నేటికి కూడా ఎందుకు బయటకు రాలేదో చెప్పటం లేదు. పైగా యేసుక్రీస్తు వచ్చి వారి మతాన్ని స్వీకరించి వారి మతాన్ని ప్రకటించి చనిపోయి, ఆచనిపోయిన ప్రవక్త ప్రక్కనే సమాదిచేయభడతాడని చెప్తున్నారు. సమాదిగెలిచిన యేసుక్రీస్తు తాను ప్రవక్త మాత్రమె కాదని దేవుడని రుజువుచేసుకున్నాడు. అలాంటప్పుడు సమాధిలోనుండి రాలేని ఆ ప్రవక్త మతాన్ని స్వీకరించడం ప్రచారం చేయటం హాస్యాస్పదము. వేరే మతగ్రంధములో వ్రాయబడిన ఈ వక్రీకరణలను క్రైస్తవ సమాజము నమ్మవలసిన అవసరము లేదు. పరిశుద్ధబైబిలు మాత్రమె సత్యము. క్రీస్తు సమాధిని చూస్తారా క్రీస్తుని చూస్తారా. మీరే నిర్ణయించుకోండి యేరూషలేము వెళ్లి ఆయన సమాధి చూడవద్దని చెప్పముకాని మీ గృహములో మీ మందిరములో ప్రభువును చూడడము ధన్యకరము. అలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి దయచేయును గాక!